



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 38

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 14 జూన్ 2025

## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం
- ప్రమాదం జరిగిన 28 గంటల్లోనే ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్) లభ్యం
- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) స్వాధీనం
- విచారణకు ఈ పరికరం అత్యంత సహాయకారి అన్న కేంద్ర మంత్రి
- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో వెల్లడి



**అహ్మదాబాద్,కలంకౌంటర్ :** అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ విమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌ను అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రమాద కారణాలను వెలికితీయడంలో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకమైన ఆధారంగా మారనుంది. విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ బ్లాక్ బాక్స్‌ను ప్రమాద స్థలానికి సమీపంలోని ఒక భవనం పైకప్పుపై కనుగొన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘానినగర్ ప్రాంతంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం మెస్ సమీపంలో విమానం కూలిపోయిన సంగతి తెలిసిందే. "బ్లాక్ బాక్స్‌ను బిల్డింగ్ పైకప్పు మీద కనుగొన్నాం" అని ఏఏఐబీ అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ధృవీకరించారు. ప్రమాదం జరిగిన 28 గంటల వ్యవధిలోనే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారులు బ్లాక్ బాక్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు. ఈ బ్లాక్ బాక్స్ లభ్యం కావడం దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన ముందడుగు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. "అహ్మదాబాద్‌లోని ప్రమాద స్థలం నుండి 28 గంటల్లోపు ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్)ను ఏఏఐబీ స్వాధీనం చేసుకుంది. ఇది దర్యాప్తులో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ఘటనపై విచారణకు ఇది గణనీయంగా సహాయపడుతుంది" అని మంత్రి తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐబీ అధికారులు ఈ బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది.

## తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విదార్థులకు రూ.8,745 కోట్ల సాయం

- అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- గత ప్రభుత్వం కంటే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనంగా కూటమి ప్రభుత్వ సాయం
- ఐదేళ్లలో రూ.16వేల కోట్లు అదనంగా తల్లుల అకౌంట్లలో కూటమి ప్రభుత్వం జమ
- 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్, వన్ టీచర్
- ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పాలని తల్లిదండ్రులను కోరుతున్నా
- వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత కూటమి ప్రభుత్వానిది
- రూ.2వేలు నా బ్యాంక్ అకౌంట్ లో పడినట్లు 24 గంటల్లో నిరూపించాలి, లేనిపక్షంలో తీవ్రమైన పరిణామాలు
- తల్లికి వందనం పథకంపై విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



**ఉండవల్లి,కలంకౌంటర్ :** అర్హులు ఎంతమంది ఉన్నా తల్లికి వందనం సాయం అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తల్లికి వందనం పథకంపై ఉండవల్లి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది. బాబు సూపర్ సిక్స్ లో ప్రధానమైన హామీ తల్లికి వందనం. ఈ తల్లికి వందనం ద్వారా 8,745 కోట్ల రూపాయలను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమచేయడం జరిగింది. ఇందులో భాగంగా మొదటి తరగతి, ఇంటర్ మొదటి ఏడాది పిల్లలు చేరిన తర్వాత వారి తల్లుల అకౌంట్లలో కూడా నిధులు జమచేయడం జరుగుతుంది. తల్లి లేని పిల్లలు ఉంటే వారి తండ్రి అకౌంట్ లేదా గార్డియన్ అకౌంట్ లో ఈ నిధులు జమచేయడం జరిగింది. అనాథాశ్రమాల విషయంలో రీవాలిడేట్ చేసుకుని జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలు చేసి వారి అకౌంట్లలో నేరుగా నిధులు జమచేయడం జరుగుతుంది.

**అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది..** గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు, ఎలా చేస్తామనేది చెప్పడం జరిగింది. ప్రజలందరినీ నేను కోరేది ఒక్కటే.. అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ నిధులు ఇంకా అకౌంట్ లో జమచేసే ప్రక్రియ జరుగుతోంది. ఈ రోజు, రేపు కూడా అకౌంట్లలో నిధులు జమ అవుతాయి. సోమవారం నుంచి వారి అకౌంట్లలో నిధులు జమకానిపక్షంలో జూన్ 26 వరకు సమయం ఇస్తున్నాం. మనమిత్ర వాట్సాప్ ద్వారా లేక జీఎస్ డబ్ల్యూఎస్ కి వెళ్లి మా దగ్గర ఉన్న డేటాలో పొరపాట్లు ఏమైనా ఉంటే తెలియజేస్తే సరిదిద్దుకుని అర్హులను గుర్తించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

**30 లక్షల మంది బీసీ సోదరులకు తల్లికి వందనం సాయం అందజేత..** రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు, ఇంటర్ రెండో ఏడాది పిల్లలను చూస్తే సుమారు 30 లక్షల మంది బీసీ సోదరులకు తల్లికి వందనం వర్తించింది. 12 లక్షల మంది ఎస్సీ సోదరులకు, 4.26 లక్షల మంది ఎస్టీ సోదరులకు, సుమారుగా 66వేల మంది మైనార్టీ సోదరులకు, 8.5 లక్షల మంది ఈబీసీ సోదరులకు తల్లికి వందనం అందించడం జరిగింది. దాదాపు ఇప్పటికే ఒక్కరే సంతానం ఉన్న 18.55 లక్షల మంది తల్లుల అకౌంట్ లో రూ.13వేల రూపాయలు - 2లో

## విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం

- పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు నేర్పించాలి...
- ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి...
- విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి...
- గురుకుల పాఠశాల సదుపాయాలు డే స్కాలర్స్‌కు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని... ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం వెల్లడించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## నేతన్నలకు వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలు పెంపు

-రాష్ట్ర బి.సి.,ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత



**అమరావతి,కలంకౌంటర్ :** వేలాది మంది నేతన్నలకు లబ్ధిచేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచే కీలక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు రాష్ట్ర బి.సి., ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సాంప్రదాయ చేనేత రంగాన్ని బలోపేతం - 2లో






# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీస్‌లో 70 వ వార్షికోత్సవం




**కందుకూరు,కలంకౌంటర్ :** నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీసు బ్యాంక్ 70 వ వార్షికోత్సవ సందర్భంగా స్టేట్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సహకారంతో బ్లడ్ డొనేషన్ క్యాంపెను జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు రక్తదానం చేశారు ఈ సందర్భంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ యాక్టివిటీ కింద మూడు సైకిల్ ని గవర్నమెంట్ స్కూల్ చదువుతున్న బాలికలకు బహుకరించారు ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ అప్పలరాజు మరియు మేనేజ్ హెచ్ ఆర్. శ్రీనివాస్ నాయక్, రీజనల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు .

# నిర్విరామంగా తాగునీరు సరఫరా



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** ఉగాది నుండి(75రోజులు) ఇప్పటి వరకూ రెండు పూటలా ఆగని మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేస్తున్నారు కోడూరు మండలం చింతకోళ్ల, నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామాలలో మంచినీటిని సరఫరా చేస్తున్న మన శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం తీర గ్రామాల దాహం తీర్చేందుకు నలభై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా కోడూరు మండలం చింతకోళ్ల, నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామాలకు త్రాగునీరు అందచేశారు ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, తన తండ్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు మండలి ఫౌండేషన్ జ్ఞాపకార్థం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలి ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.


# యోగాంధ్ర సందర్భంగా కృష్ణానదిలో జల యోగా



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** యోగాంధ్ర-2025 సందర్భంగా స్థానిక కృష్ణానదిలో జల యోగా చేశారు. శుక్రవారం నాగాయలంకలోని శ్రీరామపాద క్షేత్ర తీరాన యోగా గురువులు యోగా సాధనా సామర్థ్యంతో నదీజలాల్లో తేలియాడుతూ యోగా ఆసనాలు వేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ తిలకించి అభినందించారు. తహసీల్దార్ హరనాథ్, ప్రముఖులు మండవ బాలవర్ధిరావు, తలశిల రఘుశేఖర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# దివి ఎడమ కరకట్ట అభివృద్ధికి రూ.2.50 కోట్లు మంజూరు

- ఉల్లిపాలెం బ్రిడ్జి నుంచి హంసలదీవి పుష్కర ఘాట్ వరకూ కరకట్ట అభివృద్ధికి నిధులు



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** దివి ఎడమ కరకట్ట అభివృద్ధికి రూ.2,49,92,000లు నిధులు మంజూరైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా సరైన పర్యవేక్షణ, నిర్వహణ లేక పెద్ద సైజు వర్షపు నీటి గండ్లతో తీవ్రంగా దెబ్బతిన్న సముద్రపు, కృష్ణానది కరకట్టలు ఇటీవల కృష్ణానదికి సంభవించిన భారీ వరదలకు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. సముద్రపు, కృష్ణానది కరకట్టలు అభివృద్ధి చేసి ఎత్తు పెంచాలని తాను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లోనూ సమస్య తీవ్రతను తాను సభ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కృష్ణానదికి పదిహేను లక్షల క్యూసెక్కుల వరదలు వచ్చినా తట్టుకునేలా నది, సముద్రపు కరకట్టలను పూర్తిగా అభివృద్ధి చేసి, ఎత్తు పెంచి, రోడ్డు నిర్మించాలని తాను ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా దివి లెఫ్ట్ ఫ్లడ్ బ్యాంక్ కోడూరు మండలం ఉల్లిపాలెం బ్రిడ్జి వద్ద నుంచి హంసలదీవి పుష్కర ఘాట్ వరకు కృష్ణానది కరకట్ట పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృష్ణా డెల్టా సిస్టం చీఫ్ ఇంజినీర్ హెడ్ ద్వారా రూ.2,49,92,000లు నిధులు మంజూరుచేసినట్లువివరించారు. తమ విజ్ఞప్తి మేరకు ఈ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు.

# నేతన్నలకు వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలు పెంపు - రాష్ట్ర మంత్రి ఎస్.సవిత



**అమరావతి,కలంకౌంటర్:** వేలాది మంది నేతన్నలకు లబ్ధిచేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచే కీలక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు రాష్ట్ర బి.సి., ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్సటైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సాంప్రదాయ చేనేత రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కీలక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపుగా 1,036 చేనేత సహకార సంఘాలున్నాయని, వాటిలో 89 వేల మగ్గం నేత కార్మికులు ఉన్నారన్నారు. వీరందరికీ ఆర్థికంగా ఊతం ఇచ్చే విధంగా, వారి జీవనోపాధి మెరుగుపడే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీలను గణనీయంగా పెంచడం జరిగిందన్నారు. APCO కు ఉత్పత్తులను సరఫరా చేసే ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాలు (PHWCS లు) కింద పనిచేసే నేత కార్మికులకు వేతనాలు , ఛార్జీల పెంపు వర్తిస్తుందన్నారు. బ్లీచింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.129 నుంచి రూ.148లకు (15%), డైయింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.362 నుంచి రూ.434లకు (20%), బెడ్‌షీట్ నేత మజూరి రూ.83 నుంచి రూ.100లకు (20%) మరియు టవల్ నేత మజూరి రూ.31 నుంచి రూ.40లకు (30%) పెంచడం జరిగిందని ఆమె తెలిపారు. ఫలితంగా ఒక్కో నేతన్నకు నెలకు అదనంగా రూ.3 వేల ఆదాయం రానున్నదన్నారు. ఈ విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీల పెంపుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసా కలగడమే కాకుండా నేతన్నల సంక్షేమం, అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. దేశంలోను, రాష్ట్రంలోను గ్రామీణ ఉపాధిలో వ్యవసాయం తర్వాత చేనేత రంగంపైనే ఎక్కువ మంది ఆధారపడి ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు చేదోడుగా ఉండేందుకై ఎగ్జిబిషన్లు, విక్రయదారులు, కొనుగోలు దారుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఆధునిక డిజైన్లపై నేతన్నలకు శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా ఎన్నికల సమయంలో చేనేతలకు 50 సంవత్సరాలకే ఫించను ఇస్తామని ఇచ్చిన హామీని నిలపెట్టుకోవడం జరిగిందని, ప్రతి నెలా రూ.4 వేల చొప్పున దాదాపు 92,274 మంది నేతన్నలకు ఫించను అందజేయడం జరుగుచున్నదన్నారు. నేతన్న మగ్గాలకు ఉచితంగా విద్యుత్తు అందజేయడం జరుగుచున్నదని, మర మగ్గాలకు 500 యూనిట్లు, చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ లకు 500 యూనిట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. గృహ నిర్మాణ పథకం క్రింద కూడా నేతన్నలకు రూ.50 వేలు అదనంగా అందజేయడం జరుగుచున్నదన్నారు.

**చేనేత, హస్తకళల నూతన డిజైన్ల పోటీలు.....** రాష్ట్రంలోని నేత కార్మికులతో పాటు హస్తకళాకారుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నూతన డిజైన్ల కోసం పోటీలు నిర్వహించబోతున్నామని మంత్రి తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆంధ్రప్రదేశ్ (NID-AP) సహకారంతో ఆప్కో, లేపాక్షి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 17 నుంచి 30 రోజుల పాటు నూతన డిజైన్లను కళాకారుల నుంచి స్వీకరిస్తున్నామన్నారు. పలు కేటగిరీల్లో ఉత్తమ డిజైన్లను ఎంపిక చేసి విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నామని ఆమె తెలిపారు. ఆప్కో, లేపాక్షి పనితీరు మరింత మెరుగుపరచడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం (IIM) తో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఆప్కో, లేపాక్షిలో జవాబుదారీతనం, పారదర్శకతను బలోపేతం చేయడం, లాభాల బాటలో పయనించేలా చేయడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం అన్నారు. పబ్లిక్- ప్రైవేటు- పార్టనర్ షిప్ (PPP) మోడల్ ద్వారా ఇతర రాష్ట్రాల్లో లేపాక్షి షోరూమ్ లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రాష్ట్ర బి.సి.,ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్సటైల్స్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ చేనేత మరియు జౌళి శాఖలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు పలు సూచనలు, ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. విద్యుత్ మగ్గాలు, పలు కంపెనీలు రావడం వల్ల రాష్ట్రంలోని నేత కార్మికులు, హస్తకళాకారులు ఎటువంటి సంక్షోభానికి గురి కాకుండా వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆ దిశలో నేతకార్మికుల కష్టానికి తగ్గట్టుగా వారికి ఆదాయం ఉండాలనే లక్ష్యంతో వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలు పెంచేందుకై రాష్ట్ర స్థాయి కమిటీని నియమించి, ఆ కమిటీ సూచనలు మేరకు తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆప్కోమరియు లేపాక్షి మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మాట్లాడుతూ ఆప్కో మరియు లేపాక్షి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం (IIM)తో మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆంధ్రప్రదేశ్ (NID-AP) ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఆప్కోనష్టాలను ఏ విధంగా నియంత్రించాలి, ఉత్తమ ఆర్థిక నిర్వహణ ఏ విధంగా చేయాలనే అంశంపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీ చేస్తుందని తెలిపారు. పిపిపి విధానంలో ఏ విధంగా లేపాక్షి షోరూమ్ లను విస్తరించాలన అనే అంశంపై కూడా స్టడీచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆప్కో 93 షోరూమ్లు మరియు 19 లేపాక్షి షోరూమ్లు ఉన్నాయని తెలిపారు.

# బెలూం గుహలకు జీఎస్ఐ గుర్తింపు దక్కడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం

- పురాతన సంస్కృతీ, వారసత్వానికి బెలుం గుహలు ప్రతీకని వెల్లడి



**అమరావతి,కలంకౌంటర్:** పురాతన సంస్కృతీ, వారసత్వానికి ప్రతీక అయిన బెలుం గుహలకు భౌగోళిక వారసత్వ జాబితాలో చోటు దక్కడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ప్రకటనతో నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో క్రీ.పూ 450 ఏళ్ల నాటి చరిత్ర గలిగి సుమారు 23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బెలూం గుహలకు పర్యాటకంగా మరింత ప్రాచుర్యం లభిస్తుందని భావిస్తున్నామన్నారు. భౌగోళిక వారసత్వ ప్రదేశంగా వచ్చిన గుర్తింపుతో మరింత అభివృద్ధికి నోచుకునేందుకు అవకాశముందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచంలో రెండోది, దేశంలోనే పొడవైన అంతర్భాగ గుహలుగా బెలూం గుహలు అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందాయన్నారు. బెలూం గుహల్లో భూగర్భంలో దాగి ఉన్న ఊహాతీతమైన ప్రకృతి సౌందర్యాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవడమే గాక ఆహ్లాదాన్ని సైతం అందిస్తున్నాయన్నారు. లక్షలాది మంది పర్యాటకులు వీటిని చూసేందుకు వస్తుంటారని మంత్రి వివరించారు. దేశవిదేశీ పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా ప్రచారం చేస్తామని హామీ ఇచ్చారు. రాయలసీమలో తిరుమల, అహోబిలం, మహానంది, యాగంటి, శ్రీశైలం, బ్రహ్మంగారిమఠం, గండికోట, సిద్ధవటం, గండి, హార్సిలీహిల్స్ తదితర పదుల సంఖ్యలో అధ్యాత్మిక క్షేత్రాలతో పాటు అందమైన పర్యాటక ప్రదేశాలు కోకొల్లలు ఉన్నాయని వాటన్నింటిని అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

## నేతన్నలకు వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలు పెంపు

(మొదటిపేజీ తరువాయి)

చేసే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కీలక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపుగా 1,036 చేనేత సహకార సంఘాలున్నాయని, వాటిలో 89 వేల మగ్గం నేత కార్మికులు ఉన్నారన్నారు. వీరందరికీ ఆర్థికంగా ఊతం ఇచ్చే విధంగా, వారి జీవనోపాధి మెరుగుపడే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీలను గణనీయంగా పెంచడం జరిగిందన్నారు. ఆప్కో కు ఉత్పత్తులను సరఫరా చేసే ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాలు కింద పనిచేసే నేత కార్మికులకు వేతనాలు మరియు ఛార్జీల పెంపు వర్తిస్తుందన్నారు. బ్లీచింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.129 నుంచి రూ.148లకు (15%), డైయింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.362 నుంచి రూ.434లకు (20%), బెడ్‌షీట్ నేత మజూరి రూ.83 నుంచి రూ.100లకు (20%) మరియు టవల్ నేత మజూరి రూ.31 నుంచి రూ.40లకు (30%) పెంచడం జరిగిందని ఆమె తెలిపారు.

# తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.8,745 కోట్ల సాయం

(మొదటిపేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం ఇచ్చింది. ఇద్దరు పిల్లలు ఉన్న 14.55 లక్షల మంది తల్లులకు రూ.26వేలు కూటమి ప్రభుత్వం అందించడం జరిగింది. ఇందులో సుమారుగా 29.10 లక్షల మంది పిల్లలు కవర్ అవుతారు. ముగ్గురు పిల్లలు ఉన్న 2.10 లక్షల మంది తల్లుల అకౌంట్ లో రూ.39వేలు కూటమి ప్రభుత్వం అందజేయడం జరిగింది. ఇందులో 6.32 లక్షల మంది పిల్లలు కవర్ అయ్యారు.

**వైసీపీ హయాంలో 42 లక్షల మందికే అమ్మఒడి..** గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి ఇస్తామన్నారు. వాళ్లు ఇవ్వకుండా కేవలం 42 లక్షల మంది పిల్లలకే ఆనాడు అమ్మఒడి ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 67,27,000 మంది పిల్లలకు నిధులు జమచేయడం జరిగింది. గతంలో ఏడాదికి రూ.5,540 కోట్ల రూపాయలు వాళ్ల కార్యక్రమానికి ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.8,745 కోట్లు తల్లుల అకౌంట్ లో నిధులు జమచేయడం జరిగింది. అంటే సుమారుగా రూ.3,205 కోట్లు అదనంగా కూటమి ప్రభుత్వం అందజేస్తోంది. అంటే ఐదు సంవత్సరాల్లో రూ.16వేల కోట్ల రూపాయలు అదనంగా తల్లుల అకౌంట్లలో కూటమి ప్రభుత్వం నిధులు జమచేయబోతోంది.

**మనమిత్ర వాట్సాప్, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గ్రీవెన్స్ నమోదుకు అవకాశం..** ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమంది పిల్లలకు మేం ఇస్తాం. అర్హులు ఎంతమంది ఉన్నా ఈ పథకం అందించాలనేది గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక మంత్రి గారితో కూడా కూర్చొని నేను సమీక్షించడం జరిగింది. ఎక్కడైనా చిన్న,చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సమీక్షించడం జరిగింది. 2 శాతం మందికి వాళ్ల అకౌంట్ యాక్టివ్ గా లేకపోవడంతో నిధులు తిరిగి ప్రభుత్వానికి వచ్చాయి. ఆ తల్లులందరినీ ఆయా అకౌంట్లను యాక్టివ్ చేసుకోవాలని చెప్పాం. వారికి ఎస్ఎమ్ఎస్ కూడా వెళ్తుంది. వారు యాక్టివ్ చేసుకున్న వెంటనే నిధులు నేరుగా వాళ్ల అకౌంట్ లో జమవుతాయి. మనమిత్ర ద్వారా కూడా గ్రీవెన్స్ నమోదు చేయడానికి ఆస్కారం ఉంటుంది. గ్రామ, వార్డు సచివాలయానికైనా వెళ్లొచ్చు, లేదా ఇంట్లోనే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా గ్రీవెన్స్ తెలపవచ్చు.

**మొదటిరోజే 80శాతం మంది పిల్లలకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ అందజేత..** ప్రభుత్వ విద్యలో తల్లికి వందనం అనేది ఒక భాగం. ఒక్కసారి ఫీల్డ్ లో చూస్తే 80శాతం మంది పిల్లలకు మొదటి రోజే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి స్కూల్ కిట్ అందజేయడం జరిగింది. మొదటి రోజే పుస్తకాలు, యూనిఫాం, బ్యాగ్, షూస్, సాక్స్ అందజేయడం జరిగింది. గతంలో ఎప్పుడూ ఈ విధంగా జరగలేదు. మేం అందించాం. ఆ 20శాతం కూడా 20వ తేదీలోగా అందిస్తాం. గతంలో ఇంటర్ విద్యార్థులకు స్కూల్ కిట్ తీసేశారు. మేం ఏప్రిల్ మాసంలోనే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరిన వారికి స్కూల్ కిట్ కూటమి ప్రభుత్వం అందజేయడం జరిగింది. నాదెండ్ల మనోహర్ గారు, మేం అందరం చర్చించి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు మధ్యాహ్న భోజన పథకంలో అమలుచేయడం జరిగింది.


**9,600 పాఠశాలల్లో వన్ క్లాస్, వన్ టీచర్..** మూడోది చాలా కీలకమైన సంస్కరణ తీసుకువచ్చాం. వన్ క్లాస్, వన్ టీచర్ మోడల్. ప్రాథమిక పాఠశాలల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం 1,200 పాఠశాలల్లో వన్ క్లాస్, వన్ టీచర్ ఉన్నారు. ఈ రోజు మేం గర్వంగా చెబుతున్నాం 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్, వన్ టీచర్ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చింది. అంటే దాదాపు 8 రెట్లు పెంచాం. వన్ క్లాస్‌వన్ టీచర్ అనేది మా నినాదం. అప్పుడే లెర్నింగ్ అవుట్ కమ్స్ బాగావస్తాయి. 1,200 పాఠశాలల నుంచి 9,600 పాఠశాలలకు తీసుకువచ్చాం. నాలుగో కీలక సంస్కరణ మొన్న బడ్జెట్ చూస్తే ఆర్థికమంత్రి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలన్నింటికి నేడు ఉచిత కరెంట్ అందిస్తున్నాం. డబ్బులు ఇవ్వడమే కాదు.. పిల్లలు బాగా చదివించాలనే బాధ్యత తీసుకున్నాం. అసెంబ్లీలో మీరు చూస్తే భారతదేశంలో ఏ రాష్ట్రంలో తీసుకోని విధంగా గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ నిర్ణయం మేం తీసుకున్నాం. ఇది చెప్పడం చాలా తేలిక. కానీ సంస్కరణలు తీసుకురావాలి, మొత్తం వ్యవస్థనే సెట్ చేయాల్సిన అవసరం ఉంది.


**16వ తేదీ నాటికి టీచర్ల బదిలీల ప్రక్రియ పూర్తి..** ఇప్పుడు టీచర్ల ట్రాన్స్ ఫర్లు కూడా జరుగుతున్నాయి. నేను ఆన్ లైన్ మెకానిజం పెట్టాలనుకున్నా. ఉపాధ్యాయులు మాన్యువల్ పెట్టాలని కోరడం జరిగింది. ఎమ్మెల్సీలు అందరితో చర్చించిన తర్వాత మాన్యువల్ మెకానిజానికి మేం రివర్ట్ అయ్యాం. దీనివల్ల ఆలస్యమైంది. లేదంటే నా లక్ష్యం ఏమిటంటే.. పిల్లలు మొదటిరోజు స్కూల్ కు వెళ్లినప్పుడు ఆ సంవత్సరం ఉన్న టీచర్లు మొదటిరోజే వస్తారనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. కానీ ఇది సాధించలేకపోయాం. దానివల్ల నేను చాలా బాధపడుతున్నా. అధికారులు అహర్నిశలు కష్టపడుతున్నారు. సోమవారం నాటికి టీచర్ల బదిలీలన్నీ పూర్తిచేసి మొత్తం వ్యవస్థను స్టెబిలైజ్ చేస్తాం. పదో తరగతి ఫలితాలు, ఇంటర్ ఫలితాల విషయంలో మార్పు చేశాం. దానికంటే బెటర్ చేయాలనే లక్ష్యంతో మొత్తం విద్యాశాఖ అహర్నిశలు కష్టపడుతోంది.

**ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చాలని తల్లిదండ్రులను కోరుతున్నా..** ప్రజలందరికీ ఒకటే చెబుతున్నా.. గతంలో ప్రభుత్వ పాఠశాలల గురించి నాకు తెలుసు. కరెక్ట్ గా డేటా లేదు. ఎంతమంది పిల్లలు చదువుతున్నారో తెలియని పరిస్థితి. అడుగడుగునా ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది. అలాకాకుండా అందరి ఆమోదంతో అద్భుత సంస్కరణలు తీసుకువచ్చాం. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్చాలని తల్లిదండ్రులందరినీ కోరుతున్నా. వాళ్లను ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. మనం ఇతర రాష్ట్రాల్లో ఎడ్యుకేషన్ మోడల్స్ గురించి మాట్లాడాం. ఏడాది సమయం ఇవ్వండి.. ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అంటే ఏమిటో చూపిస్తా. మొత్తం డిపార్ట్ మెంట్ కమిటెడ్ గా పనిచేస్తున్నాం. మీరు టెక్ట్స్ బుక్స్ చూడండి. నేను ఏదైతే శాసనసభ సాక్షిగా చెప్పానో వాటిని అమలుచేశాం. రాజకీయ నాయకుల ఫోటోలు లేవు. బ్యాగ్ బరువు తగ్గించేందుకు కృషిచేశాం. సీరియస్ గా ఆలోచించి సంస్కరణలు తీసుకువచ్చాం. అందుకే ప్రజలందరినీ కోరుతున్నా.. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి.

**రూ.2వేలు నా బ్యాంక్ అకౌంట్ లో పడినట్లు నిరూపించని పక్షంలో తీవ్రమైన పరిణామాలు..** ప్రతిపక్ష పార్టీ నాపైన తీవ్ర ఆరోపణలు చేసింది. వాళ్లు అధికారికంగా ట్వీట్ పెట్టారు. వాళ్లకు నేను 24 గంటల సమయమిస్తున్నా. రూ.2వేలు నా బ్యాంక్ అకౌంట్ కు వచినట్లు నిరూపించండి. లేదా ఆ స్టేట్ మెంట్ ఉపసంహరించుకోండి. లేనిపక్షంలో చాలా తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. లీగల్ గా దీనిపైన ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

# ఇన్కమ్ టాక్స్ చట్టాలపై సెమినార్





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లాచాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు మద్దుల గిరీష్ కుమార్ సూచనపై చాంబర్ సహకారంతో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ లో టీడీఎస్ ,టిసిఎస్ చట్టాలపై జరిగిన మార్పులను వర్తకు లకు, అకౌంటెంట్ అసోసియేషన్ కి,ఆడిటర్స్ కి ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ విజయవాడ ఐటిఓ అనిల్ కుమార్ ,మచిలీపట్నం ఐటిఓ ప్రభాకర్ ,విజయవాడ ఇన్కమ్ టాక్స్ ఆఫీస్ ఇన్స్పెక్టర్ ఇన్కమ్ టాక్స్ సిబ్బంది తో మచిలీపట్నం శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజం భవనము నందు సెమినార్ నిర్వహించారు . ఈ సెమినార్ లో అధికారులు టిడిస్, టిసిఎస్ చట్టాలపై సోదాహరణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అత్యంత వివరణాత్మకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చాంబర్ ప్రధాన కార్యదర్శి పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, సీనియర్ ఆడిటర్ అప్పాజీ, పలువురు పట్టణ ఆడిటర్స్, కృష్ణాజిల్లా అకౌంటెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడత్తు శ్రీనివాస నాంచారయ్య , పట్టణ అకౌంటెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉపేంద్ర ,పలువురు అకౌంటెంట్స్ ఛాంబర్ నాయకులు మాటూరి పూర్ణ , ధాత్రి సురేష్ ,కంతేటి శెట్టి, ఉడత్తు కిషోర్, నంబూరి గుప్తా, వ్యాపారులు పాల్గొన్నారు.

# శ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ








**ఒంగోలు,కలంకౌంటర్ :** పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం కళ్యాణోత్సవం, రథోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ అక్కడ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లను భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం, రథం వద్ద భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమానస్పద కదలికలు, వ్యక్తులపై నిఘా ఉంచి తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా పటిష్టమైన బందోబస్తు నడుమ ప్రశాంతంగా భక్తులు దర్శనం జరిగేలా చూడాలని, పార్కింగ్ , ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, డ్రోన్/సీసీ కెమెరాల నిఘాతో ఉంచాలని, బ్రహ్మోత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రథోత్సవం జరిగే సమయంలో ఎలాంటి తోపులాట్లు, అవాంతరాలు జరగకుండా రథోత్సవం విజయవంతంగా ముగిసేలా సమన్వయం, సమయస్ఫూర్తి తో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. ఈ బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టాలైన కళ్యాణోత్సవం , రథోత్సవం ప్రశాంతంగా నిర్వహించేందుకు తగు సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర , సిబ్బంది ఉన్నారు.

# దివ్యజ్ఞాన సమాజం ద్వారా చైతన్య సదస్సులు

## - సీనియర్ ఆడిటర్ సి. శేషాచార్యులు







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నేటి సమాజంలో మానవ సంబంధాలు దిగజారి పోతున్నాయని సమాజంలో నైతిక విలువలు పట్ల యువతరాన్ని అప్రమత్తం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సీనియర్ ఆడిటర్ సి. శేషాచార్యులు అన్నారు. శుక్రవారం మచిలీపట్నం ఈడేపల్లి లోని దివ్యజ్ఞాన సమాజ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. సమాజంలో మంచిని పెంపొందించడానికి దివ్యజ్ఞాన సమాజం భారతదేశవ్యాప్తంగా ముందుంటుందని తెలియజేశారు. నేటి యువతరానికి నైతిక విలువలు అందించకపోతే రాబోయే రోజుల్లో సమాజ పరిస్థితులు మరింత దిగజారుడికి తనానికి గురవుతుందని అన్నారు. కొడుకులు తండ్రిని చంపడం, భార్యా భర్తను చంపడం భర్త భార్యను చంపడం పిల్లలను చంపడం వంటి అనైతిక కార్యక్రమాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఇది సమాజానికి మంచిది కాదని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం ద్వారా రాబోయే విద్యా సంవత్సరంలో మచిలీపట్నంలోని ప్రతి పాఠశాల కాలేజీల్లో యువతకు విద్యార్థులకు నైతిక విలువ పట్ల సెమినార్లు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనుభవం కలిగిన సీనియర్ సొసైటీ వక్తలను ఈ కార్యక్రమంలో వినియోగిస్తామని తెలియజేశారు. గాడి తప్పుతున్న సమాజాన్ని సరిదిద్ద వలసిన బాధ్యత ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో పాటు స్వచ్ఛంద సంస్థలపై కూడా ఉందని బాలాజీ అన్నారు. విద్యార్థులను తరగతి గది నుండి నైతిక విలువలు నేర్పించి సమాజంలోకి తీసుకురావాలని అన్నారు. దివ్యజ్ఞాన సమాజం జాతీయ ఉపన్యాసకులు సవరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ దివ్యజ్ఞాన సమాజం అనేక కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి మంచి చేస్తుందని తెలియజేశారు. రాబోయే రోజులలో మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజంలో మంచి లైబ్రరీని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసమాజం కార్యదర్శి కొత్త గుందురమేష్, కోశాధికారి ఎం. సత్యనారాయణ సీనియర్ సభ్యులు కారుమూరి రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఉడత్తు శ్రీనివాసరావు, గుడిసేవ మురళీధర్, రామిశెట్టి దుర్గాప్రసాద్, పి.వి ఫణి కుమార్, ఎం ఎస్ వి ప్రసాద్, ఎం. నాగబసవయ్య, మాదిరెడ్డి బాబా, ఎం ఎన్ మల్లేశ్వరమ్మ, ఎన్. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు దివ్య సమాజం ఘనంగా నివాళులర్పించారు.

# అందరివాడు అడపా భరత్ కుమార్

**● మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అవకాశం ● 16 న ప్రమాణ స్వీకారం**



**గోకవరం,కలంకౌంటర్ :** అడపా భరత్ కుమార్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు కామరాజుపేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ గా, ఎంపీపీగా, గోకవరం మండల ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడే కామరాజుపేట గ్రామస్తులు ప్రజా ఆదరణ కలిగిన అడపా సత్యనారాయణ తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అయ్యారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో నడవాలని 20 సంవత్సరాల వయసులో అడపా భరత్ కుమార్, సంకల్పించుకున్నారు. నాటి నుంచి తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పనిచేస్తూ పదవులను సైతం ఆశించకుండా అడపా భరత్ కుమార్ తమ ప్రయాణం కొనసాగించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ పట్ల నిబద్ధతతో తాము పని తాము చేసుకుంటూ ముందుకు కొనసాగారు. ఈ క్రమంలో 2014లో గోకవరం మండలం నుంచి జడ్పిటిసి అభ్యర్థిగా అధిష్టానం అడపా భరత్ కుమార్ కి అవకాశం కల్పించింది. 2014లో స్వల్ప ఓట్ల తేడాతో వాటమని సరి చూశారు. అయినా ఎక్కడ కృంగిపోకుండా 2019లో జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఆదేశాల మేరకు గోకవరం ఎంపీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన కావలసిన మెజార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు లేకపోవడం వలన ఎంపీపీగా అవకాశం కోల్పోవడం జరిగిందన్నారు. 2024లో జరిగిన ఎన్నికలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ఆదేశాల మేరకు 43 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న అడపా భరత్ కుమార్ ని. జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది. కామరాజుపేట గ్రామ పంచాయతీ సుమారు 5000 నుంచి 6000 ఓటు బ్యాంకు ఉన్న గ్రామంలో గత పంచాయితీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున స్వర్గీయ ముక్క రామకృష్ణ ను, సర్పంచ్ గా గెలిపించారు. 2014లో తమ సోదరుడు అడపా వెంకట్రామారావు ను, సర్పంచ్ గా, అత్యధిక మెజార్టీతో గెలిపించారు. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ ప్రభావం ఎక్కువ ఉన్న ఎక్కడ లెక్కచేయకుండా తమ కష్టాన్ని నమ్ముకుని తమ అన్న అడపా వెంకట్రావును, పంచాయతీ అభ్యర్థిగా నియమించి సర్పంచ్ గా, విజయ దంకా మోగించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఎటువంటి పదవి లేకపోయినా ఎక్కడ కృంగిపోకుండా హుందాగా రాజకీయాలు చేస్తూ,. తమను నమ్ముకున్న క్యాడర్ కు నేనున్నానంటూ భరోసా కల్పించారు. కామరాజుపేట గ్రామంలో ఉన్న నాయకులు ఎవరూ చేయలేని సాహసం,నాడు జడ్పిటిసి అభ్యర్థి, తదుపరి ఎంపీపీ అభ్యర్థి, నేడు జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కామరాజుపేట గ్రామస్తులైన అడపా భరత్ కుమార్ జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఈ నెల 16 సాయంత్రం 6 గంటలకు జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. గొప్ప అవకాశం భరత్ కుమార్ కు దక్కినందుకు కామరాజుపేట గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మాతకు నృత్య కళార్చన





**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** సనాతన ధర్మ ప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు గానూ సకల కళలకు ఆరాధ్యదేవతయైన ఆది పరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మవారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 6.30 నుండి కూచిపూడి నృత్యప్రదర్శన ఏర్పాటు చేసారు. చెన్నై కు చెందిన శ్రీ భరతకళ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు భక్తి శ్రద్దలతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి నృత్య కళార్చన నిర్వహించారు. నృత్యాలయ స్థాపకులు గురు శ్రీ రోజా రాణి ఆధ్వర్యంలో నృత్య విద్యార్థులు తమ ప్రదర్శనలో భాగంగా పలు భక్తి కీర్తనలకు 25మంది కళాకారులు లయబద్దంగా నృత్య ప్రదర్శన చేశారు.

# పేదల విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

## -సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పథకం కింద పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** పేదల విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని ప్రభుత్వ హైస్కూలులో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర (SRKVM) పథకం కింద పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామన్నారు. ప్రతిభావంతులైన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతి ఏటా పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రోత్సాహలు, సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులు కావాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీపీ తుంగల సుమతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చియ్య, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ దివి శ్రీనివాసరావు, హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** విమాన ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని క్రాంతి కళాశాలలో విమాన ప్రమాద మృతులకు సంతాప కార్యక్రమం జరిగింది. విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు. మృతుల ఆత్మశాంతికి మౌనం పాటించారు. కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు సంతాపం తెలిపారు.

# చదువు తో సామాజిక హెూదా ...పేదరిక నిర్మూలన



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** చదువుతోటే సామాజిక హెూదా పేదరిక నిర్మూలన ప్రతి ఒక్కరూ చదువుకోవడం ద్వారా సామాజిక హెూదా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు శుక్రవారం ఎస్విఎల్ క్రాంతి కళాశాల ప్రాంగణంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైజింగ్ స్టార్ ప్రతిభ అవార్డులు సాధించిన వారిని సత్కరించగా అవనిగడ్డ చెందిన ఇరువురు విద్యార్థులు కే పావని హుమేరా ఈ అవార్డులు సాధించడంతో వారిని సత్కరించే కార్యక్రమం నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఎస్ వి ఎల్ కళాశాల విద్య బోధించడంతోపాటు సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకునే అవగాహన విద్యార్థుల్లో కల్పిస్తుందన్నారు అదేవిధంగా విద్యార్థులకు వివిధ పోటీలలో తర్ఫీదు ఇచ్చి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందే విధంగా తీర్చిదిద్దుతుందన్నారు ఈ కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వం చేత గుర్తించబడి అవార్డులు పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు ఏ రంగంలో అయినా కృషి ఉండాలని తద్వారా ప్రయోజకులై కుటుంబానికి కళాశాలకు వారు పుట్టి పెరిగిన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని తెలిపారు ఉదాహరణకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు వివక్ష ఎదుర్కొన్నప్పటికీ చదువు ద్వారా ఆయన ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని ఆయన నేటి తరానికి ఆదర్శం కావాలని సూచించారు విద్యార్థులకు పోటీ తత్వం ఉండాలని దీనితో మంచి ఫలితాలు సాధించగలుగుతారని బుద్ధ ప్రసాద్ సూచించారు ఈ సందర్భంగా అవార్డులు సాధించిన విద్యార్థినులను శాలువాల తో సత్కరించారు అదేవిధంగా ఇంటర్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన పలువురు విద్యార్థులను కూడా శాలువాలు పుష్పగుచ్ఛాలతో సత్కరించారు ఈ సందర్భంగా గురువారం గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి రెండు నిమిషాలు వారి మృతికి మౌనం పాటించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబు కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



విస్సన్నపేట మండలం వేమిరెడ్డి పల్లి లో నవోదయం కార్యక్రమం లో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, తిరువూరు ఆర్డీవో మాధురి తదితరులు

-ఎన్ టి ఆర్ జిల్లా,తిరువూరు,కలంకౌంటర్ :

# సేవాపదంలో....





**పెడన,కలంకౌంటర్ :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో ప్రధాన కార్యదర్శి కే టి ఎన్ వి మురళీకృష్ణ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నేటితో 72 రోజులు విజయవంతంగా పూర్తి అయినవి అని వర్షాలు పడే వరకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మార్చి నెలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు డా. కొల్లూరి ఈ కార్యక్రమాన్ని గత తొమ్మిది సంవత్సరాలుగా కొంత మంది దాతల సహకారంతో నిర్విరామంగా కొనసాగిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఇప్పటివరకు లక్షల ఖర్చు చేశామని డా. కొల్లూరి తెలియజేశారు. నిస్వార్థ సేవలను అందిస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ ను అభినందించారు.

కలంకౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
కలంకౌంటర్ దినపత్రిక లో యాడ్స్ కోసం సంప్రదించండి..
సెల్ : 9346935672

# మజ్జిగ పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం ఉదయపు నడక మిత్రమండలి ,మహిళా విభాగం ఆధ్వర్యంలో 33వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరించిన వారు హెూల్సేల్ మెడికల్ షాప్ ఎం ఎన్ వి మురళీ. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు జల్లు మురళి నాథ్ ,ట్రెజరర్ వేద లక్ష్మీనరసింహం ,జోన్ చైర్మన్ కారుమూరి రాజేంద్రప్రసాద్ మాటూరి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ లు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** హర్ష కరాటే ఇన్స్టిట్యూట్ నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు కొల్లిపోర సూర్య విజయ వైష్ణవి, కొల్లిపోర సూర్యనారాయణ భద్రి ప్రభాస్,వీరవల్లి లక్ష్మీ దీపక్,కంకట కార్తికేయ ఈ విద్యార్థులు తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. గిరి బాబు చేతుల మీదగా బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందుకున్నారని సీనియర్ కరాటే మాస్టర్ ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జి మోతి నాగేశ్వరరావు జిల్లా ఇంచార్జి రెహమాన్ తెలియజేశారు .

# చాతుర్మాస్య దీక్ష బ్యానర్



**గుంటూరు,కలంకౌంటర్ :** వైశ్య కుల గురువులు శ్రీ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ 22వ చాతుర్మాస్య దీక్ష బ్యానర్ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నగర ఆర్యవైశ్య ప్రముఖులు ,సమాజ బంధువుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

# రక్తదానం చెయ్యండి ప్రాణాలు కాపాడండి - జిజిహెచ్ సూపర్డెంట్ ఆశాలత



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రపంచ రక్త దాన దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా వ్యాప్తంగా రక్తదానం అధిక సార్లు చేసిన పలువురిని ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి సిబ్బంది ప్రజలు రక్త దానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అపోహలను తొలగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణలను కాపాడండి అని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు రక్తదానం పై అవగాహన కలిగి ఉండాలని, అవసర సమయంలో రక్తం మనిషి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. కృత్రిమంగా తయారు చేయలేని ఏకైక పదార్థం మానవ రక్తమే అని అన్నారు. యువత రక్తదాన కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని కోరారు. ఇప్పటివరకు అత్యధికంగా రక్తదానం చేసిన వారిలో ముగ్గురిని శాలువాతో సన్మానించారు. తిరుమాని మురళి (77 సార్లు), విజయ్ కుమార్ (74 సార్లు), విజయలక్ష్మిదేవి (8 సార్లు) రక్తదానం చేసినందుకు జి జి హెచ్ సూపర్డెంట్ అభినందించారు. పౌష్టికాహారం లోపంతో శాస్త్ర చికిత్సలు, ప్రసూతి సమయంలో మహిళలకు రక్తం అవసరం అవుతుందని అలాంటి సమయంలో దానం చేసిన రక్తం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రక్తదాన కార్యక్రమం నిర్వహించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజల్లో అపోహలను తొలగించి రక్త దానం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, జిల్లా ఆరోగ్య శాఖ ఎయిడ్స్, టీబి అండ్ లెప్రసీ అధికారి అంబటి వెంకటరావు, ప్రొఫెసర్ అండ్ పెథాలజిస్ట్ డాక్టర్ కిరణ్ మై, డాక్టర్ గీతా వాణి, డాక్టర్ పావని, స్వచ్ఛంద సంస్థ శ్వేత ఆకూరి తదితరులు పాల్గొన్నారు.

# "జగజ్జీవన్ జ్యోతి పథకం" దుర్వినియోగం పై జంపాన శ్రీనివాస్ గౌడ్ పిర్యాదు పై విజిలెన్స్ విచారణ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** రాష్ట్రం మొత్తంలో విద్యుత్ శాఖలో వివిధ ప్రాంతాల్లో డివిజన్ , మండలాల పరిధిలో అధికారులు అవినీతికి పాల్పడుతూ అనర్హులకు లబ్ధి చేకూరుస్తున్నారని ప్రధానంగా ఆరోపిస్తున్న శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి జి. విజయానంద్ కు ఫిర్యాదు చేసిన శ్రీనివాస్ గౌడ్ ఇదే అంశం పై రాష్ట్ర లోకాయుక్త కు సైతం ఫిర్యాదు జగజ్జీవన్ జ్యోతి పథకం లో అవినీతి పై రాష్ట్ర ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జాయింట్ డైరెక్టర్ హెూదాలోని ఐపిఎస్ అధికారితో విచారణకు ఆదేశించిన ఆదేశించిన ప్రభుత్యం. బడుగువర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన జగజ్జీవన్ జ్యోతి పథకం దుర్వినియోగం జరిగిన ఘటనపై విజిలెన్స్ శాఖ దృష్టి సారించింది. ఈ వ్యవహారాన్ని ద్వారా వెలుగులోకి తెచ్చిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదుతో అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం తోట్లవల్లూరు మండలంలోని దేవరపల్లి లో ఆంధ్రప్రదేశ్ ట్రెఫ్ట్ స్క్వాడ్ ఎలక్ట్రీకల్ విజిలెన్స్ విజయవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.గంగా భవాని నేతృత్వంలో ఏపీ.టీ.ఎస్. అధికారుల విచారణ నిర్వహించారు. గ్రామంలో అక్రమంగా ఈ పథకానికి చెందిన విద్యుత్ సర్వీసు దుర్వినియోగం జరుగుతున్నట్టు గుర్తించిన విజిలెన్స్ అధికారులు ఆ విద్యుత్ కనెక్షన్ ను తొలగించారు. ఈ విషయంలో అధికారుల పాత్ర అవినీతి అంశంపై విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రీకల్ విజిలెన్స్ అధికారి ఆర్.దాస్ ఫిర్యాదుదారుడైన జంపాన శ్రీనివాస్ గౌడ్ ను కలిసి స్టేట్మెంట్ ను రికార్డ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దళితులలో పేదలకు 200 యూనిట్ ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగించుకునేలా సాంఘీక సంక్షేమ శాఖ , విద్యుత్ శాఖ ల ద్వారా లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది తెలిపారు. కానీ కొందరు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు అవినీతికి పాల్పడుతూ అనర్హులకు దళితుల ఉచిత విద్యుత్ ను ఇతర వర్గాలకు లబ్ధిచేకూర్చుతూ పెద్ద ఎత్తిన అవినీతిని తెరలేపుతున్నారని ఆరోపించారు. పేదల సంక్షేమ పథకాలపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా వదిలేసినట్లయితే, అసలైన లబ్ధిదారులు ఇలాగే నష్టపోవాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిస్తున్నారు దళితులకు ఉచిత విద్యుత్ ఇవ్వాల్సి ఉండగా, దేవరపల్లి గ్రామంలో బహిరంగంగా వేరొకరికి కేటాయించిన అధికారులు అవినీతికి అడ్డుపడుతోందని తెలిపారు. ఇది కేవలం ఒక్క ఉదాహరణ మాత్రమే, ఇటువంటి అనేక దుర్వినియోగాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని శ్రీనివాస్ గౌడ్ ఆరోపిస్తున్నారు. లోకాయుక్త మరియు రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాలతో మొదలైన విజిలెన్స్ విచారణతో అన్ని జిల్లాలలో జోరుగా జరుగుతున్న జగజ్జీవన్ జ్యోతి పథకం దుర్వినియోగం అధికారుల అక్రమార్జన బయటకు వస్తుంది అన్నారు. పథకాలు ప్రజలకు నిజంగా ఉపయోగపడాలంటే, అవి కేవలం ప్రచార సాధనంగా కాకుండా, పారదర్శక వ్యవస్థతో అమలు చేయాలని శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# అక్రమంగా వేసిన విద్యుత్ లైన్ లను తొలగించండి

- సామాజిక కార్యకర్త జంపాన
- రాష్ట్ర లోకాయుక్త కు శ్రీనివాస్ ఫిర్యాదు
- రాష్ట్ర విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి జి.విజయానంద్ కు ఫిర్యాదు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శుక్రవారం ఉయ్యూరులో పిర్యాదుదారుడైన జంపాన శ్రీనివాస్ గౌడ్ ను కలిసి ఎలక్ట్రీకల్ విజిలెన్స్ ప్రతినిధి జి.దాస్ ఆయన స్టేట్మెంట్ ను రికార్డ్ చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనధికార లేఔట్ లు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. కృష్ణాజిల్లాలో కోకొల్లలుగా ప్రభుత్వ అనుమతులు లేని రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా జరుగుతోంది. విజయవాడ పరిధిలో "సి.ఆర్. డి.ఏ."అనుమతులు కానీ , మచిలీపట్నం పరిధిలో ముడా' అనుమతులు గాని లేకుండా వ్యవసాయ భూములలో వెంచర్ల మీద వెంచర్లు వేస్తూ అందిన కాడికి అమాయక ప్రజల నుండి సొమ్ములు కొల్లగొడుతున్న పలు రియాల్టర్ సంస్థలు నిబంధనలు మేరకు లేఅవుట్ ల అనుమతులకు ప్రభుత్వానికి అందాల్సిన రెవెన్యూ అందకుండా నష్టం చేస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వ అనుమతులు లేని స్థలాలను కొనుగోలు చేస్తున్న ప్రజలు నిర్మాణాల అంశంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ అవస్థలు పాలవలసి వస్తోంది. అడ్డగోలు లేఔట్ ల విస్తరణలోఆయా శాఖల అధికారుల అవినీతి నిద్ర ప్రధాన కారణమని సామాజిక కార్యకర్త, సహ చట్టం ప్రచారఉద్యమ నేత జంపాన శ్రీనివాస్ గౌడ్ ఆరోపిస్తూ ఆయా శాఖలపై సహ చట్టం ఆయుధంగా పోరాడుతున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అనధికార లేఔట్లలో ప్రభుత్వం నిబంధనలను పాటించకుండా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫారాలను అక్రమంగా ఏర్పాటు చేయడం వల్ల వాటిని చూసిన అమాయక ప్రజలు అనధికార లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తూ మోసపోతున్నారని శ్రీనివాస్ గౌడ అంటున్నారు. మరోవైపు ఆయా ప్రాంతాల పరిధిలో స్థానిక సంస్థలు అనధికారి లేఔట్లలో రోడ్లు డ్రైయిన్ లు నిర్మాణం చేయడం వల్ల కూడా ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని భావిస్తున్న ప్రజలు అక్కడ స్థలాలు కొనుగోలు చేసిన నష్టపోతున్నారని అన్నారు. ఒక్కొక్క లేఅవుట్ కు లక్షల రూపాయలు లంచాలు తీసుకుంటూ ఏటువంటి పరిశీలన లేకుండా ఆ వెంచర్లలో విద్యుత్ లైన్లు వేయడం వల్ల ప్రభుత్వ ఆదాయాన్ని గండిపడుతోందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపిస్తూ ఈ విషయంపై రాష్ట్ర లోకాయుక్త లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో విజిలెన్స్ విచారణతో జరుగుతోందని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరిగితే అనధికార లేఅవుట్ లలో నిబంధనలు పాటించకుండా వేసిన విద్యుత్ లైన్స్, ట్రాన్స్ఫార్మ్ లను తొలగించడం జరుగుతుందని అన్నారు. అసలు అడ్డగోలు గా లక్షలాది రూపాయలు తీసుకుని అనధికార లే అవుట్ లలో విద్యుత్ లైన్స్ వేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు పై కఠిన చర్యలు ఉంటాయని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# కుప్పడం పట్టు చీరకు జాతీయ అవార్డు

- ఓడిఓపి కింద జులై 14న అవార్డు ప్రదానం
- ఢిల్లీలో అవార్డు అందుకోనున్న బాపట్ల కలెక్టర్ జె.వెంకట మురళి
- చీరాల కుప్పడం చీరకు ప్రాచుర్యం



**చీరాల,కలంకౌంటర్ :** చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించనుంది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి న్యూ ఢిల్లీలో అందుకోనున్నారు. సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్ లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో












Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com